https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు :
07
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం / ఆగస్టు 25/ 2022
https://vijayamdaily.com



# బండి సంజయ్‌కి పిచ్చిలేసింది...



- కేసీఆర్‌ను ఎదుర్కోలేకనే బీజేపీ నడిమిట్ల దరువేస్తోంది
- ఢిల్లీ నుంచి గల్లీ నాయకులు సిగ్గు వదిలేసి తిరుగుతున్నారు
- బీజేపీని ఎదిరిస్తే సీబీఐ,ఈడీలతో దాడులు
- విలేకర్ల సమావేశంలో కేంద్రప్రభుత్వంపై మండిపడిన ఎమ్మెల్సీ తాతామధుసూదన్
- తమ్మినేని క్రిష్ణయ్య హత్య కేసుపై చట్టం తనపనితాను చేస్తోంది
- కుటుంబానికి అండగా ఉంటామని చెప్పాము
- క్రిష్ణయ్య హత్యకు మునుగోడు ఎన్నికలకు ఏమైనా సంబంధం ఉందా..?
- విలేకర్ల సమావేశంలో ప్రశ్నించిన తాతామధు

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 24(విజయంన్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు పిచ్చిలేచినట్లు ఉందని, తెలంగాణ రాష్ట్రంలో ఏం అంశంపై కోట్లాడాలో తెలియక, సమస్యలు లేకపోవడం వల్ల మతిభ్రమించి పిచ్చిలేసి రోడ్లపైకి వచ్చి ఎగురుతున్నడని జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ దుయ్యబట్టారు. బుధవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తాతామధుసూదన్ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న ధానాలతో దేశంలో అనిశ్చితి ఏర్పడుతుందని తాత మధు అన్నారు.. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇష్టానుసారంగా పరిపాలన చేస్తుందని, ఎవరైనా కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి ఎదురు తిరిగి మాట్లాడితే సీబీఐ, ఈడీలతో దాడులు చేయించి బ్లాక్ మెయిల్ కు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఏ రాష్ట్రంలో చూసిన ఇదే సమస్య ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధికి మతిభ్రమించిన బీజేపీకి ఎక్కడ సమస్యలు దొరకడం లేదని, దీంతో వాళ్లు పిచ్చివాళ్లుగా

- మిగతా 2లో

## సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్

# నగర అభివృద్ధి, మిగులు పనులను పూర్తి చేయాలి



**ఖమ్మంకార్పోరేషన్, ఆగస్టు 24(విజయంన్యూస్):** నగరంలో జరుగుతున్న నగర అభివృద్ధి, సుందరీకరణ మిగులుపనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ చాంబర్‌లో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి నగర అభివృద్ధి పెండింగ్ పనులపై కలెక్టర్ సమీక్షించారు. అమృత్ పథకం క్రింద జరుగుతున్న మంచినీటి పథకాల పనులు, గోళ్లపాడు చానల్ ఆధునీకరణ, సమీకృత మార్కెట్ సముదాయాల నిర్మాణాలు, వైకుంఠధామాలు, నగర సుందరీకరణలోభాగంగా జరుగుతున్న పట్టణ ప్రకృతి వనాల పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అమృత్ పథకం క్రింద జరుగుతున్న మంచినీటి సరఫరా పథకం పనుల్లో భాగంగా ఇంకనూ పెండింగ్‌లో ఉన్న వాటర్ ట్యాంకులు పైలైన్ పనులను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇప్పటికే ఇంటింటికి నల్లా కనెక్షన్లలో భాగంగా సుమారు 42 వేల కనెక్షన్లు

- మిగతా 2లో

- మండలంలో గాడి తప్పిన శాంతి భద్రతలు..!
- పెరిగిపోయిన దొంగతనాలు..!
- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..!
- ప్రస్తుత ఎస్ఐ దారం.సురేష్ , అదనపు ఎస్ఐలు జీవన్ రాజు బదిలీ..
- బూర్గంపహాడ్ నూతన ఎస్ఐగా పి. సంతోష్, అదనపు ఎస్ఐగా రమణారెడ్డి

➤ వివరాలు 07లో..

# ఇప్పటికైనా గాడిన పడేనా..?



క్ష్మీపురం వైన్ షాప్ లో దొంగతనం చేసిన దొంగల ఫైల్ ఫొటోస్

# సాదాసీదాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- 16 అంశాలతో కూడిన ఎజెండా ఆమోదం
- 60 డివిజన్లలో నిధులు కేటాయిస్తానన్న మేయర్
- సమావేశాన్ని వాకౌట్ చేసిన కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు
- మీడియాకు నో ఎంట్రీ..



**ఖమ్మంకార్పోరేషన్, ఆగస్టు 24 (విజయంన్యూస్):** ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ సమావేశం బుధవారం ఖమ్మం మేయర్ పూనకొల్లు నీరజ అధ్యక్షతన జరిగింది. చాలా సాధాసీదాగా ఈ సమావేశం జరిగింది. ఒక వైపు 16 అంశాలతో కూడిన ఎజెండాను అమోదించేందుకు మేయర్ ప్రతిపాదించగా, మరో వైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులందరు ఆందోళన చేపట్టారు. గత కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసిన పనులు ఇప్పటివరకు

- మిగతా 2లో



# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సమాజం నుండి బహిష్కరించాలి

- అలాంటోళ్లకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలి
- మిడతల దండు వలే బీజేపీ నాయకత్వం తెలంగాణపై పడుతోంది
- తెలంగాణ అభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతోనే సోనియా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు
- రాష్ట్రంలో అలజడులు, హత్యలు పెరిగాయి
- మతవిద్వేషాలను రెచ్చగొట్టి పబ్బంగడుపుకుంటున్నారు
- విలేకర్ల సమావేశంలో సీఎల్పీనేత భట్టి విక్రమార్క

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 24(విజయంన్యూస్):** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సమాజం నుండి బహిష్కరించాలని సీఎల్పీనేత భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో

- మిగతా 7లో




## నగర అభివృద్ధి, మిగులు పనులను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం జరిగిందని ఇప్పటికే ఉన్న 36 వేల కనెక్షన్లతో పాటు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు పనులను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోళ్లపాడు చానల్ ఆధునీకరణలో భాగంగా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి గ్రీనరీ ఏర్పాటు చేయాలని ఆదేవిధంగా పట్టణ ప్రకృతి వనాల పనులను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. దీనితో పాటు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సమీకృత మార్కెట్ సముదాయ పనులు, వైకుంఠధామాల పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ ఇ.ఇ రంజిత్ కుమార్, మున్సిపల్ ఇ.ఇ కృష్ణలాల్, డి.ఇ రంగారావు, కాంట్రాక్టర్లు హన్మంత్ రామ్, పవన్ రెడ్డి, సంబంధిత ఏ.ఇలు, ఏజెన్సీ బాధ్యులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### భూసేకరణ చట్టం ద్వారా రైతులకు న్యాయం చేయాలి : కలెక్టర్

భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయం జరిగేలా భూసేకరణ పరిహారాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. విజయవాడ - ఖాజీపేట మూడవ రైల్వే లైన్ ప్రాజెక్టుకు సంబంధించి మధిర, బోనకల్ మండలాల్లో చేపడున్న భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులు, రైల్వే, రెవెన్యూ అధికారులతో బుధవారం సాయంత్రం ప్రజ్ఞా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సంప్రదింపుల కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సంబంధిత రైతులతో సంప్రదించి భూవిలువలను నిర్ధారించడం జరిగింది. మధిర మండలానికి సంబంధించి మడుపల్లి, దిడుగుపాడు, తొర్లపాడు గ్రామాలకు సంబంధించిన 41 మంది రైతులు, అదేవిధంగా బోనకల్ మండలానికి సంబంధించి రామాపురం, ముష్టికుంట్ల, చిరు నోముల, బోనకల్, మోటమర్రి గ్రామాల 88 మంది రైతుల నుండి సేకరించనున్న భూసేకరణపై సంప్రదింపుల కమిటీ సమావేశంలో రైతులతో సంప్రదించి వారి అంగీకారం మేరకు ఎకరానికి రూ. 15 లక్షల చొప్పున భూవిలువను చెల్లించుటకు కమిటీలో నిర్ణయించినారు. ఇట్టి భూపరిహారాన్ని ఈ వారంలోగా రైతుల ఖాతాకు జమచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ ఎన్.మదుసూన్, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాద్, విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీప్ ఇంజనీరు సుధాకర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, వరుణ్, మధిర, బోనకల్ తహశీల్దార్లు రాంబాబు, రాధిక, ఆయా మండలాల రైతులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.







## బండి సంజయ్‌కి పిచ్చిలేసింది...

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తిస్తున్నారని అన్నారు. బీజేపీ ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఉన్న నాయకులు సిగ్గు వదిలేసి తెలంగాణ రోడ్లపై తిరుగుతున్నారన్నారని యద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారన్నారని, అందులో భాగంగానే ఢిల్లీ లిక్కర్ కేసుకు ఎమ్మెల్సీ కవితకు సంబంధం ఉన్నట్లు పిచ్చికూతలు కూస్తున్నారని ఆరోపించారు. కవిత నిజంగా తప్పు చేస్తే కేంద్రం తన చేతిలోనే ఉన్న ఈడీ, సీబీఐ అధికారులతో ఎందుకు ఇప్పటి వరకు అరెస్టు చేయలేకపోయారో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కొద్ది రోజులు పర్యటన చేసిన తరువాత జనమంతా టీఆర్ఎస్ వైపు ఉన్నారనే సమాచారం తెలుసుకున్న బండిసంజయ్, ఏం చేయాలో తెలియకా పిచ్చి లేసి రోడ్ల మీద తిరుగుతున్నాడన్నారు.. బీజేపీ అధికారంలోకి వచ్చాక రూపాయి మారకం విలువ పడిపోయిందన్నారు.. బీజేపీ ని ఏదిరించిన వారిపై సీబీఐ , ఈడీలతో దాడులు చెపిస్తూ౦దని బీజేపీ పాలిత రాష్ట్రాలలో సీబీఐ ఈడీ దాడులు జరుగుతున్నాయని అన్నారు..బీజేపీ కార్యకర్తలు తమపై దాడులు చేస్తే తాము చూస్తూ ఊరుకోమని తాము ఎదురు తిరిగితే బీజేపీ తట్టుకోలేదన్నారు.. బీజేపీ విధానాలను ముక్తకంఠం తో ఖండించాలన్నారు.. అలాగే ఖమ్మం రూరల్ మండలం, తెల్దారుపల్లి గ్రామానికి చెందిన తమ్మినేని క్రిష్ణయ్యపై హత్య జరగడం దుర్మార్గమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కచ్చితంగా నింధితులకు శిక్ష పడటం ఖాయమన్నారు. ఎవర్ని వదలోద్దని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలిచ్చిందన్నారు. మునుగోడుకు, తమ్మినేని క్రిష్ణయ్య హత్యకు సంబంధం ఉందని చాలా పత్రికల్లో, టీవీల్లో చూశానని అన్నారు. క్రిష్ణయ్య హత్యకు, మునుగోడు ఎన్నికలకు ఏం సంబంధం ఉందో అర్థం కావడం లేదన్నారు. తమ్మినేని క్రిష్ణయ్య టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడు, ఆయన హత్య చేసిన మరుక్షణమే తమకు తెలిస్తే వెంటనే పోలీసులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.

హత్య జరిగిన తరువాత నేను, మాజీ మంత్రి తుమ్మల కలిసి ప్రభుత్వాసుపత్రిలోని మార్చురి వద్దకు వెళ్లి చూశామని, ప్రతి రోజు వాళ్ల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెబుతున్నమని తెలిపారు. తమ్మినేని హత్య చాలా ప్రణాళిక బద్దంగా జరిగిందని, ఆ హత్యకు మునుగోడుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర కమిటీ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు హాజరైయ్యారు.

## సాదాసీదాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి కాలేదని, ఆ పనులు కాకుండా కొత్త పనులకు ప్రతిపాధనలు, కొన్ని పనులు జరిగిన వాటికి ఎలా అమోదించాలని కాంగ్రెస్ సభ్యులు అన్నారు. పాత పనులు పూర్తి అయిన తరువాతనే ఏజెండాను అమోదించాలని డిమాండ్ చేశారు. దానికి మేయర్ అంగీకరించక పోవడంతో కాంగ్రెస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీగా విజయం సాధించి మొదటి సారి కౌన్సిల్ కు వచ్చిన తాతా మధుసూదన్ రావుకు కౌన్సిల్ అభినందనలు తెలిపింది. అలాగే ఎక్స్ అఫీషియో మెంబర్‌గా అవకాశం కల్పించగా, ఆయన ప్రమాణ



స్వీకారం చేసి సభ్యులకు పరిచయమయ్యారు. అనంతరం 16 అంశాలతో కూడిన ఏజెండాను సభ్యులందరు ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 60 డివిజన్ల అభివృద్ధి కొరకు నిధులను కేటాయిస్తానని హామినిచ్చారు. పార్టీలకు అతీతంగా నిధులు కేటాయిస్తామని, ఖమ్మం నగర సమగ్రాభివృద్ధే మనందరి లక్ష్యమని అన్నారు. కార్పోరేటర్లు కూడా ప్రతి ఒక్కరు తమ వంతుగా ఖమ్మం నగర అభివృద్ధి కోసం కష్ట పనిచేయాలని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో ఖమ్మం నగరాన్న సుందర నగరంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు. అలాగే ఖమ్మం నగర అభివృద్ధి లో భాగంగా ఎమ్మెల్సీ నిధులను కేటాయించాలని మేయర్ కోరగా, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు తన వంతు నిధులను నగర అభివృద్ధికి కేటాయిస్తానని హామినిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావుకి మేయర్ కమిషనర్, కార్పోరేటర్లు సన్మానించారు.

### పలు సమస్యలను పరిష్కరించాలని కోరిన కార్పోరేటర్లు

ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో కొన్ని సమస్యలు ఉన్నాయని,



వాటిని పరిష్కరించాలని కార్పోరేటర్లు ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, కమీషనర్ సురబీని కోరారు. పలు వీధుల్లో కొత్త విద్యుత్ స్థంబాలు అవసరం ఉన్నయాని,వాటిని నిర్మాణం చేసి విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కార్పోరేటర్లు కోరారు. దీనికి స్పందించిన విద్యుత్ శాఖాధికారులు మాట్లాడుతూ నేరుగా కార్పోరేషన్ నుంచి ట్రాన్స్ కో ఎస్ఈ కి లేఖను పంపించాలని, తద్వారా కొత్త స్థంబాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, కొన్ని ప్రాంతాలకు సీసీ రోడ్లు నిర్మాణం చేయాలని కొంత మంది కార్పోరేటర్లు కోరగా, త్రీటౌన్ లో పాత పైప్ లైన్ ఉన్న పంపింగ్ వెల్, గాంధీనగర్ ఏరియాలో మరమ్మత్తులు చేయాలని మరికొంత మంది కోరారు. అలాగే వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసుకోవాలని, అందుకు గాను ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేసే విధంగా ఉద్యోగులు సహకరించాలని కార్పోరేటర్లు కోరారు. దీంతో మేయర్ అందరికి సమాధానం ఇచ్చారు. మొత్తానికి చాలా సాధాసీదాగా సమావేశం జరిగింది.

### మీడియాకునో ఏంట్రీ

ఖమ్మం నగర కార్పోరేషన్ కౌన్సిల్ సమావేశానికి మీడియాకు అనుమతిని నిరాకరించారు. ఖమ్మం మున్సిపల్ చరిత్రలో మొదటి సారి ఖమ్మం కార్పోరేషన్ కౌనిల్స్ సమావేశానికి మీడియాను అనుమతించలేదు. దీంతో మీడియా ప్రతినిధులు మేయర్, కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనులు చేసుకునేందుకు మీడియాను అడ్డుకోవడం సరైంది కాదని మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు అసహానం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక పాఠశాలలో మంచి నీటి ట్యాంక్‌ను ప్రారంభించిన మట్టా దయానంద్

**వేంసూర్ ఆగష్టు24 (విజయం న్యూస్):** వేంసూరు మండలం అమ్మపాలెం గ్రామం కీ"శే" పుచ్చకాయల మాధవరెడ్డి (PMR చారిటబుల్ ట్రస్టు సత్యనారాయణపురం) జ్ఞాపకార్థం వారి కుమారులు పుచ్చకాయల కాంతారెడ్డి, పుచ్చకాయల గోపాలరెడ్డిల ఇరువురి సహకారంతో ప్రాథమిక పాఠశాలలో మినరల్ నీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ట్యాంకును ఖమ్మం జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతులు మీదగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు అట్లూరి సత్యనారాయణరెడ్డి,రావి సత్యనారాయణ చారి,దొడ్డ శ్రీనివాసరావు, ఎం.డి ఫక్రుద్దీన్,ఆళ్ళ నాని,ధర్మ,పుచ్చకాయల శ్రీనివాసరెడ్డి,బి.రాజేష్,జయ, వెంకటేశ్వరరావు,సత్యనారాయణ, మోహనరావు, శ్రీను,దుర్గ,లోక వెంకటేశ్వరరావు,నందిగామ సుబ్బారావు,మరియు మట్టా యువసేన సభ్యులు పాల్గొన్నారు.



### ఖమ్మం కార్పొరేషన్ ఎక్స్‌అఫీషియో మెంబర్‌గా

# తాతామధు ప్రమాణం

- ప్రమాణం చేయించిన మేయర్ పూనకొల్లు నీరజ
- సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన తాత మధుసూదన్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 24(విజయంన్యూస్):** ఖమ్మంమున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్సీ తాతామధుసూదన్ బుధవారం కౌన్సిల్ సమావేశం హాల్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవలే ఎమ్మెల్సీగా విజయం సాధించిన ఆయన కౌన్సిల్ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా నియమించగా, ఆయన బుధవారం ఖమ్మం నగర



మేయర్ పూనకొల్లు నీరజ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభ్యులందరు, కమీషనర్ అదర్శ్ సురబీ హాజరైయ్యారు. కాగా ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ తాతామధుసూదన్ ను సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి తాత మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి కార్పొరేటర్



తమదైన శైలిలో పార్టీలకతీతంగా వారు పని చేయాలని, కౌన్సిల్ సభ్యులందరికి తన వంతు సహాయసహాకారాలు అదిస్తానని అందిస్తానని హామినిచ్చారు. ప్రజలు సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివద్దిని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్న పద్దతిని, ప్రజాప్రతినిధులు అందించే సహాకారాన్ని చూసి మీమ్మలందర్ని గెలిపించారని, ఆ ఓట్లేసి గెలిపించిన ప్రజల సంక్షేమాభివద్ది కోసం ప్రతి ఒక్క సభ్యుడు పనిచేయాలని కోరారు. మరో ఐదేళ్లలో ఖమ్మం నగరం సుందరంగా మారాలని, అందుకు తనవంతుగా సహాయసహాకారాలు అందిస్తానని అన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా అవకాశం కల్పించిన కౌన్సిల్ మేయర్ పూనకొల్లు నీరజకు, కమీషనర్ సురబీకి, సభ్యులందరికి, ఓట్లేసి గెలిపించిన ప్రజాప్రతినిధులందరికి, తనకు ఇంతచక్కటి అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ కు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తాతామధుసూదన్ ను ఖమ్మం నగర మేయర్, కార్పోరేటర్లు ఘనంగా సన్మానించారు.

# ఎమ్మెల్యే పీఏలా..? ప్రభుత్వాధికారులా..?

- కొత్త పించన్ల లిస్ట్ సర్పంచ్‌లకు కాకుండా టీఆర్ఎస్ నేతలకు ఇస్తారా..?
- నేలకొండపల్లి ఎంపీడీవోను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ధర్నా

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్):** నేలకొండపల్లి మండలంలో ఎంపీడీఓ అధికారి అధికార పార్టీ కీ అనుకూలంగా పనిచేస్తున్నాడని ఆయన్ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.
అర్హులు అయినా పెన్షన్ దారులు కాదని తెరాస పార్టీ చెప్పిన వారికీ ఇవ్వటం, అధికారులు, సర్పంచ్ ల కంటే ముందే తెరాస కార్యకర్తలకు ఫించన్‌ల లిస్ట్ వాళ్ళ చేతికి ఎలా వెళ్ళిందని ఎంపీడీఓ ను నిలాదీశారు. ఈ సంధర్భంగా చెరువు మాదారం సర్పంచ్ మాట్లాడుతూ మేము బంగారం తాకట్టు పెట్టి గ్రామ అభివృద్ధికీ పనిచేసామని, అధికారులు చెప్పిన పనులు గొర్రెల్ల చేశామని కానీ అధికారులు తెరాస పార్టీ శ్రేణులు కు అనుకూలంగా పనిచేస్తున్నారు అని ఆరోపించారు. మండలం అధికార కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తు ఎంపీడీఓ ను సస్పెండ్ చేయాలి అని సర్పంచ్ నవీన్, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ బొందయ్య, కల్పన, మండల కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, నేలకొండపల్లి వార్డు మెంబెర్స్, చెరువు మాదారం సర్పంచ్ పాల్గొని డిమాండ్ చేశారు. పంచాయతీ లలో సర్పంచ్ లకు విలువలేనప్పుడు ఎన్నికలు నిర్వహించడం ఎందుకని, ఎవరు అధికారంలో ఉంటే వాళ్ళనే సర్పంచ్ లుగా పెట్టుకుంటే అయిపోతుంది కదా..? అని విమ్మర్శించారు.



# భాస్వరం కరిగించే బ్యాక్టీరియాతో భూమికి బలం

### భగత్ వీడులో క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహణ కల్పించిన ఏవో

**కూసుమంచి, ఆగస్టు 24(విజయం న్యూస్):** భాస్వరం కరిగించే బ్యాక్టీరియాతో పంట భూమికి బలం పెరుగుతుందని, తద్వారా భూమి మంచి దిగుబడి ఇవ్వడం, రైతుకు మంచి ఆధాయం లభించడం జరుగుతుందని కూసుమంచి మండల వ్యవసాయశాఖాధికారిణి రామడుగు వాణి అన్నారు. కూసుమంచి మండలంలోని భగత్ వీడు



రెవిన్యూలో సోమ్లాతండ గ్రామంలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియా యొక్క ప్రదర్శన క్షేత్రంను నిర్వహించారు. ఈ ప్రదర్శన క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి నిర్వహించారు .భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈపిఎస్బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25



లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువు లో ఒక లీటర్ పి ఎస్ బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలి. ఈ రెండు విధానాలను రైతులకు ప్రదర్శన క్షేత్రం ద్వారా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని

# భారీగా నగదు తీసుకోని మోసం

- తెలుగు రాష్ట్రంలో చాలా మంది ఆమె భాదితులున్నారు
- మాకు న్యాయం చేయండి.. భాదితులు వేడుకోలు..

**అశ్వారావుపేట ఆగస్ట్ 24(విజయం న్యూస్):** అశ్వారావుపేట పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని భారీగా నగదు తీసుకుని మోసం చేసిన పేరం వెంకటలక్ష్మీ అనే మహిళపై అశ్వారావు పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు
బాధితులు. వివరాలలోకి వెళ్లితే... ఎలూరు జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన దేశిబోయిన నరేష్,సత్యశ్రీ లకు అశ్వారావుపేట లో ఉంటున్న పేరం వెంకటలక్ష్మి దూరపు బంధువు. ఈమె తనకు కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే కొంతమంది వ్యక్తులు తనకు తెలుసునని వారి ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని భంధువులు కాబట్టి మీకు చెప్పుతున్నానని నమ్మపలికింది. ఈ విషయం నిజమేనని నమ్మిన వారు ఆమె అడిగిన అయిదు లక్షల రుపాయలకు గాను నాలుగులక్షల యాభైవేల రుపాయలు చెల్లించారు. మిగిలినవి ఉద్యోగం రాగానే ఇస్తానని చెప్పారు. ఈ డబ్బులు తీసుకొన్న వెంకటలక్ష్మి 18 రోజులలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పిందని వారు తెలిపారు. అప్పటి నుండి 18 నెలల నుండి తిరుగుతున్నామని,కొద్ది రోజులలో అని చెప్పుతు ,ఇప్పుడు మీ రెవరు నాకెందుకు డబ్బులిచ్చారు. ఇలా వచ్చి అడిగితే రేప్ కేస్ పెడతానని బెదరిస్తున్నట్లు భాదితులు వాపోయారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో అప్పు చేసి ఇచ్చామని,వాటికి వడ్డీలు పెరిగి ఇబ్బందులకు గురిఅవుతున్నామని,ఆత్మహత్య తప్ప వేరే దారిలేదని బాదితులు



తెలిపారు. ఈ విషయాన్ని స్దానిక పోలీస్ స్డేషన్‌లొ పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో భారీగా వెంకట లక్ష్మి భాదితులు ఉన్నట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.

# నక్సలైట్ వ్యవస్థను నిర్మూలిద్దాం..
# బంగారు భవితను నిర్మిద్దాం...

**అశ్వాపురం, ఆగస్టు 24,(విజన్ న్యూస్):** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లాలో మావోయిస్టులు సంచరిస్తున్నారు అని, వారికి ఎవరైనా సహాయ సహకారాలు అందించినచో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసు కుంటామని పోలీసులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజల అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్న మావోయిస్టులకు ఎవరైనా సహాయ సహకారాలు అందించినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని పోలీసులు తెలిపారు. మావో యిస్టుల ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వ గలరని, అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని, వారికి తగిన పారిదోషకం ఇవ్వబడునని అశ్వాపురం ఎస్ ఐ సముద్రాల జితేందర్ ఆధ్వర్యంలో బుధవారం గొందిగూడెం, వెంకటాపురం, తుమ్మలచెరువు గ్రామాలలో వాల్ పోస్టర్లు అంటించారు.



## గర్భంలో బిడ్డ ఎదగాలంటే...
## మంచి పౌష్టికాహారం తీసుకోవాలి : సిడిపివో

**అంగన్వాడి సెంటర్లలో న్యూట్రిగార్డెన్ పెంచండి**

**అశ్వారావుపేట ఆగస్ట్ 24( విజయం న్యూస్):** గర్భంలో బిడ్డ ఎదగాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు సిడిపివో రోజా రాణి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో గాండ్ల గూడెం గ్రామంలో అంగన్వాడీలో సిబి ఈవెంట్‌లో భాగంగా గర్భవతులకు సీమంతం చేయడం జరిగింది ఈ కార్య క్రమంలో భాగంగా సిడిపిఓ మాట్లాడారు. పౌష్టికాహారం తల్లులకు ఎంత అవసరమో వివరించారు న్యూట్రి గార్డెన్ ను ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రంలో



పెంచాలన్నారు.గాండ్లగూడెం గ్రామంలో మూడు సెంటర్లను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి సెక్రెటరీ నాగేశ్వరరావు గర్భవతులు బాలింతలు పిల్ల తల్లులు అంగన్వాడీ సిబ్బంది ఆదిలక్ష్మి రాములమ్మ రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలి

- విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి.
- మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు
- విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్. ఐ నాగుల్ మీరా ఖాన్.

**అశ్వాపురం ఆగస్టు 24 (విజయం న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్సై నాగుల్ మీరా ఖాన్ అన్నారు.బుధవారం అశ్వాపురం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పోక్స్ చట్టం-షీ- టీమ్స్-




ప్రేమ-ఈవ్ టీజింగ్-మత్తుపదార్థాలపై బుధవారం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై మీ బంగారు భవిష్యత్తు ను అందకరంలోకి నెట్టుకోవద్దని చదువు పట్ల శ్రద్ధ-ఆసక్తి చూపెట్టి మీ తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్య ప్రకాష్,ప్రభుత్వ కళాశాల సిబ్బంది, లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద భాదితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సహకారంతో గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, టిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**బూర్గంపహాడ్, ఆగస్టు 24(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలోని బస్వప్ప క్యాంప్, గాంధీనగర్, భాస్కర్ నగర్ ఏరియాలలో రాజ్యసభ సభ్యులు ఎంపీ బండి పార్థసారథి రెడ్డి సహకారంతో బుధవారం గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు బియ్యంతో పాటుగా పలు రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ గతంలో వరదలు వచ్చినప్పుడు ఏ ముఖ్యమంత్రి కూడా ముంపు ప్రాంతాలలో పరిశీలించడానికి రాలేదని, సీఎం కేసీఆర్ వాతావరణం అనుకూలించకపోయినప్పటికీ రోడ్డు మార్గాన వందలాది కిలోమీటర్లు ప్రయాణించి గోదావరి వరద బాధి తులను భద్రాచలం వచ్చి పరామర్శించారని వారు తెలిపారు.సుమారు 1000 కోట్ల రూపాయలతో ఎత్తయిన ప్రదేశంలో కాలనీలు ప్రభుత్వం నిర్మించి ఇస్తాదని అన్నారు.

రేగా కాంతారావు వరదల సమయంలో ఎప్పటికప్పుడు మండలంలోని అన్ని గ్రామాలకు విచ్చేసి సమస్యలను తెలుసుకొని సహాయక చర్యలలో పాల్గొన్నారని వారన్నారు. గోదావరి ముంపునకు గురైన ప్రతి ఇంటికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వారి అకౌంట్లో నగదును జమ చేయడం జరిగిందన్నారు. రెండు నెలల పాటు 25 కిలోల బియ్యం పలు రకాలు నిత్యాసర వస్తువులను ప్రభుత్వం తరఫున అందజేయడం జరిగిందని అన్నారు.వరదల సమయంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు ఎప్పటికప్పుడు వరద



ముంపు ప్రాంతాలలో పర్యటించి వారి కష్టసుఖాలను తెలుసుకొని సహాయక చర్యలలో పాల్గొన్నారు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కిసాని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోనె దారుక్ , మోహన్ రావు, తెరాస పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు శ్రీహరి, టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు గోనెల నాని, మండల కార్మిక విభాగం మర్రి సాంబిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుల్ మహమ్మద్, నియోజవర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కామిరెడ్డి రామ కొండారెడ్డి, బిట్రా సాయిబాబు, అరుణ్ ప్రసాద్, కనకాచారి, భూక్య శీను, బొబ్బిలి, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు పంగి సురేష్, బానోత్ కృష్ణ, రంజిత్, చిరంజీవి, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో పొంగులేటి పర్యటన

- పలు శుభకార్యక్రమాలకు హాజరు
- నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ఖమ్మంప్రతినిధి,ఆగస్టు 24(విజయంన్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి చెందిన ఆర్ వి కుమార్తె, కుమారుని ఓణీల అలంకరణ, పంచెకట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. టీఆర్ఎస్ నాయకురాలు కొరివి ధనలక్ష్మి కుమారుని వివాహా రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. సత్తుపల్లిలోని నారాయణపురంలో భీమిరెడ్డి కేశవరెడ్డి కుమార్తె వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను వారి ఇంటి వద్ద ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. తోట గణేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొని ఒకటి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మధిరలో వేమిరెడ్డి నాగిరెడ్డి కుమారుని వివాహవేడుక ఇటీవల జరగ్గా నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిదానపురం గ్రామంలో



యర్రం వెంకట కృష్ణారెడ్డి కుమార్తె వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను వారి ఇంటి వద్ద ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు.

వైరా తాటిపూడిలో తాతా రంగారావు మనుమరాలు వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను వారి ఇంటి వద్ద ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. అదేవిధంగా ఖమ్మంలో కరివేద సాంబశివరావు ఇంట్లో వివాహ వేడుక జరిగినందున నూతన వధూవరులను ఆశీర్వదించారు. దుంపల నర్సింహారావు కుమార్తె వివాహం ఇటీవల జరిగినందున నూతన వధూవరులను ఆశీర్వదించారు.



ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో దొడ్డా శ్రీనివాస్ యాదవ్ కుమారుని వివాహం ఇటీవల జరిగినందున నూతన వధూవరులను వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.



# నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వైరా ఆగస్టు 24 (విజయం న్యూస్):** వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ చేతుల మీదగా వైరా రూరల్ మరియు టౌన్ కి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తారు కావున ఈ కార్యక్రమానికి వైరా మండల ప్రజా ప్రతినిధులు మండల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.



## నవ దంపతులకు నూతన వస్త్రాలు
# బహుకరించిన పొంగులేటి

**సత్తుపల్లి ఆగస్టు24 (విజయం న్యూస్):** మాజీ ఎంపీ,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం సత్తుపల్లి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా నారాయణపురం,గంగారాం గ్రామంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి-గణేష్ ల కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొని దంపతులను దీవించారు. ఈ సందర్భంగా తోట దంపతులు పొంగులేటి ని శాలువాతో సత్కరించారు. పొంగులేటి వెంట జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ ఎస్సీ కార్పోరే షన్ చైర్మన్ పిడమర్తి రవి, నాయకులు మురళీ రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, మందపా టి ముత్తారెడ్డి, సింగరేణి నాయకులు రజాక్, గ్రాండ్ మౌలాలీ, కమల్ పాషా, మానసా నాని, మేకా వెంకటరెడ్డి, చల్లారి వెంకటేశ్వరరావు, కోటగిరి సుధాకర్ బాబు, నారాయణవరపు శ్రీనివాస్, దొడ్డా శ్రీనివాసరావు, వలిశెట్టి సాంబ శివరావు, గడిపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు సేవా దృక్పథంతో పనిచేయాలి

## బందన్ బ్యాంక్ ఏడవ వార్షికొత్సవ కార్యక్రమంలో ఆర్జేసి కృష్ణ

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 24(విజయంన్యూస్):** ప్రైవేట్ బ్యాంకులు వ్యాపార అభివృద్ధి కోసం కాకుండా కస్టమర్ల అభీష్టం మేరకు సేవా దృక్పథంతో పని చేయాలని టీఆరెఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి.,ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ అన్నారు. నగరంలోని గాంధీ చౌక్ ప్రాంతం లో గల బంధన్ బ్యాంక్ ఏడవ వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ



కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంక్ లు ప్రజల ఆదరణ పొంది అభివృద్ధి చెందాలంటే యాజమాన్యం ప్రజల అభీష్టాలను గౌరవిస్తు వారి నిర్ణయాలను పరిగణలోకి తీసుకోవాలని, తద్వార వారి ఆదరణను పొందవచ్చునని అన్నారు.బంధన్ బ్యాంక్ భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం యాజమాన్యానికి, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్,వేముల పల్లి నగేష్,శ్రీ రంగం రామ్మూర్తి,బ్యాంక్ బ్రాంచ్ హెడ్ వి.బాల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమితి సింగారం గ్రామ శాఖ అధ్యక్షునిగా.. ఖమ్మంపాటి శ్రీను

**మణుగూరు ఆగస్టు 24 (విజయం న్యూస్):** మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఖమ్మంపాటి శ్రీను, కార్యదర్శిగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా సంగి ఆదం ,కత్తుల రాజయ్య ,దాసరి రాజు ,ప్రచార కార్యదర్శిగా సుతారి వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరస్స ఆదినారాయణ, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మణుగూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఖమ్మంపాడు శీను మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో సంసింగారం పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులుగా



నియమించిన మణుగూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, మరియు మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ అనుబంధ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





## ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో
# పురుగుల భోజనం "తిరగబడ్డ విద్యార్థులు"

**తిరుమలాయపాలెం, ఆగస్టు 24 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్లేడు ఎక్స్ రోడ్ సమీపంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో పురుగులు ఉన్న భోజనం పెడుతున్నారని భోజనంలో నాణ్యత లోపించిందని విద్యార్థులు ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు గత కొద్ది రోజులుగా ఉప్మా, అన్నంలో పురుగులు వస్తున్నాయని సంబంధిత ప్రిన్సిపాల్, సిబ్బందికి తెలియజేయగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు పాఠశాల చుట్టూ నిత్యం మురికినీరు పేరుకుపోయి ఉంటుందని పరిసరాలలో కర్రలు, నాపరాళ్లు, ఇనుపరాడ్ల,తో నిత్యం



ప్రమాదం జరిగే విధంగా ఉన్నాయని బాత్రూం లలో నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేదని వాడిన నీరు మొత్తం చదువుకునే గదులలోకి వస్తున్నాయని ప్రిన్సిపాల్‌కు చెప్పగా అది నా పని కాదు అది కాంట్రాక్టర్ల పని దానికి నేనేమీ చేయలేను అని సమాధానమిస్తూ దాటేస్తున్నారని భోజనంలో పురుగులు వస్తున్నాయని చెప్పిన పట్టించుకోకుండా మీ ఇంటి దగ్గర ఇంతకంటే మంచి భోజనం దొరుకుతుందా అని బెదిరిస్తూ పురుగులు ఉన్న భోజనం పెడుతున్నారని భోజనం తినలేక ఇబ్బంది పడుతూ విద్యార్థులు ఇంటిదారి పడుతున్నారు.

గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 650 విద్యార్థులకు అవకాశం ఉండగా అరకొర వసతుల వల్ల ప్రస్తుతము 450 మంది విద్యార్థులు మాత్రమే ఉంటున్నారని ఈ లోపం ఎక్కడ జరుగుతుందో గమనించి ఉన్నతాధికారులు తక్షణమే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వము నిర్ణయించి ఏర్పాటుచేసిన మెనూను చెత్త కుప్పలో వేసి విద్యార్థుల కు పద్ధతి ప్రకారం భోజనం పెట్టట్లేదని వారానికి మూడు సార్లు ఇవ్వవలసిన గ్రుడ్లను ఒక్క సారి మాత్రమే ఇస్తు కుళ్ళిపోయిన కూరగాయలతో వంటలు చేస్తు స్నాక్స్ సరిగా ఇవ్వడం లేదని పాడైన అరటి పళ్ళు ఇస్తున్నారని ఇంతటి దారుణానికి పాల్పడుతున్న ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి ని తొలగించి విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు కనీసం త్రాగునీటి



సౌకర్యం లేదని ప్లేట్లు కడుక్కునే నీటిని త్రాగ వలసిన పరిస్థితి ఏర్పడిందని టాయిలెట్ కి వెళితే వ్యర్థపు నీరు హాస్టల్ చుట్టూ ప్రవహిస్తుందని హాస్టల్ చుట్టూ ఉన్న పరిసరాలు మురికి గుంటలతో అపరిశుభ్రంగా ఉన్నాయని చుట్టూ మురికి నీళ్లు పేరుకు పోయి ఉంటున్నాయని ఎన్నిసార్లు ప్రిన్సిపాల్‌కి చెప్పిన పట్టించుకోవడం లేదని ఈ విషయమై ప్రిన్సిపాల్ కె. మధుసూదనరెడ్డి నీ వివరణ కోరగా నా చేతిలో ఏమీ లేదు అన్నింటిని కాంట్రాక్టర్ లే ఏర్పాటు చేస్తున్నారని నేను జిల్లాలోనే సీనియర్ ప్రిన్సిపాల్ అని హాస్టల్ అన్నాక తప్పులు జరుగుతాయని అయినంత మాత్రాన విద్యార్థులు రోడ్డు ఎక్కటం సరికాదని అసలు విషయాన్ని దాటవేస్తూ సమర్థించుకున్నారు విద్యార్థులు రోడ్డెక్కి మండల తాసిల్దార్ కి ఫిర్యాదు చేయడం కోసం ఐదు కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ వుయ్ వాంట్ జస్టిస్ అంటూ హాస్టల్లో శానిటైజర్ చేయుట కొరకు సిబ్బంది లేరని మాకు సరైన భోజనం ఏర్పాటు చేయకుండా మా జీవితాలతో ఆడుకుంటున్నారు అని విద్యార్థులు ప్రధాన రహదారిపై బారులుతీరి ధర్నా నిర్వహించారు సమాచారం అందుకున్న తిరుమలాయపాలెం తాసిల్దార్ డి.పుల్లయ్య, ఎస్ఐ వరాల శ్రీనివాస్, చౌరవతో ఏ పీ ఓ/ డి డి, పి.కృష్ణనాయక్, డి ఈ బి రాజునాయక్, ఏ టి డి ఓ తిరుమలరావు, ఎండిఓ ప్రభుత్వ ఉన్నత అధికారులు గిరిజన గురుకుల బాలుర పాఠశాల వద్దకు చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పి చర్చలు జరుపుతున్నామని తెలియజేశారు.

# విద్యార్థుల ఆందోళనపై స్పందించిన ఎమ్మెల్యే కందాళ

## మాదిరిపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల సమస్యలపై ఉన్నతాధికారులతో పోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే

**(తిరుమలాయపాలెం-విజయంన్యూస్):** తిరుమలాయపాలెం మండలం మాదిరిపురం గ్రామంలోని గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థులు ఆందోళన చేయగా, ఈ విషయం తెలుసుకున్న పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి తిరుమలాయపాలేం మండలం మాదిరిపురం క్రాస్ రోడ్డు పరిధిలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో అన్నం బాలేక విద్యార్థులు బుధవారం ధర్నా చేయగా, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వెంటనే స్పందించారు.ఐటీడీఏ పీవోతో పోన్లో మాట్లాడి,డీడీ ట్రైబల్ వెల్ఫేర్,మండల విద్యాశాఖ అధికారి, తాసీల్దార్, యండిఓకి పోన్



ద్వార సమాచారాన్ని తెలియజేశారు.వెంటనే గురుకుల పాఠశాల వద్దకి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారిని త్వరలో దానికి సంబంధించిన నివేదికను అందజేయాలని ఆదేశించారు.గత నెల రోజుల క్రితం గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన సంధర్భంలో ఇలాంటి లోటుపాట్లు తన దృష్టికి రాలేదని,భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటానన్ని హామీ ఇచ్చారు. తను అందుబాటులో లేనందున ఉన్నతాధికారులు ఆదేశించారు.నియోజకవర్గానికి రాగానే విద్యార్థుల సమస్యలపై పూర్తిగా కేటాయిస్తానని హామీయిచ్చారు.



## జిల్లా పరిషత్ హైస్కూలు

# సమస్యలు కలెక్టర్ దృష్టికి...

- విద్యా,వైద్య కమిటీ మెంబర్ సున్నం నాగమణి

**అశ్వారావుపేట ఆగస్ట్ 24( విజయం న్యూస్):** అశ్వారావుపేట మండలం లోని జిల్లా పరిషత్ హైస్కూలులో మౌళిక వసతులు సరిగ్గా లేవని,ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి క్రుషి చేస్తానని హమి నిచ్చారు,జిల్లా విద్యా, వైద్య కమిటి మెంబర్, ములకలపల్లి జెడ్.పి.టి.సి సున్నం నాగమణి. బుధవారం నాడు అశ్వా రావుపేట మండలం లోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్స్, అశ్వారావుపేట, మైనారిటీ స్కూల్ లను పరిశీలించడం జరిగింది. ఈ స్కూల్‌ల మౌళిక



సదుపాయాలు, మద్యాహ్నం భోజనం తరగతి గదులు,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. నాలుగు జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో హెడ్ మాస్టర్లు లేరని ఇన్చార్జి. హెడ్ మాస్టార్లుతో నడిపిస్తున్నారని పేర్కన్నారు. పరిశీలించి తెలుసుకొన్న అన్ని సమస్యలు పై అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కారం కై క్రుషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు తుమ్మ రాంబాబు సి.హెచ్ నర్సింహరావు . హెడ్ మాస్టర్ సి.అర్.పి ప్రభాకరాచార్యులు రత్నకుమారి కె.మల్లికార్జున్ రావు మరియు వి.రామా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న నెలనెలా... వెన్నెల

# 5వ వార్షికోత్సవం

**ఖమ్మం, ఆగస్టు 24(విజయంన్యూస్):** నెలనెలా... వెన్నెల 5 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఈ నెల వారిన – ఆదివారం రోజు 5వ వార్షికోత్సవం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి ఏఎస్ కుమార్, కళాపరిషత్ అద్యక్షులు వి.వి. అప్పారావు, ప్రజానాట్య మండల కె. దేవేంద్ర వెన్నెల ప్రారంభించిన ప్రతి సందర్భంలో కూడా అన్నే ఇబ్బందులు ఎదురవుతున్నా, మూడు సంస్థలు ప్రవేశి సంగమం లాగ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామని ఈ కార్యక్రమానికి హార్ధిక, ఆర్ధిక సహకారంతో ప్రాట్స్ ఇస్తున్న భాషా సాంస్కృతిక శాఖ, పుర్: ప్రముఖులు, మీడియా మిత్రులు, కళాభిమానులు, కళాకారులు అందరికి ఈ సందర్భంగా ప్రదయపూర్వక కొళాఖాతందనాలు తెలియజేశారు. ఈ నెల 28న జరగబోతున్న వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుకు సాంస్కృతిక సలహాదారు కె.వి.రమణాచారి, రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎస్పీ కె ప్రక్షన్స్ అధినేత మొగిలి శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకురాలు బుగ్గవీటి సరళ తదితరులు హాజరవుతారని తెలిపారు. నెల కార్యక్రమాలలో భాగంగా చైతన్య కళా భారతి కరీంనగర్ వారి "దొంగలు" నాటిక ప్రదర్శన వుంటుందని. స్థానిక కళాకారులు " అభినయ రుద్ర నాటాలయం' విద్యార్థులచే) ప్రదర్శన యని, జానపద గీతాలపనాలు వుంటాయి అని తెలిపారు.




మరియు నెలనెలా... వెన్నెలలో భాగసాములుగా వుంటున్న మహిళా ప్రాంగాణ అధికారి. శ్రీమతి వేట్యం. విజేత గారికి డాక్టరెట్ వచ్చిన సందర్భంగా "అభినందన సత్కార కార్యక్రమం వుంటుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ప్రేక్షకులు, కళ్ళామానులు కళాకారులు అనేక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడాలరిని విజ్ఞప్తి చేశారు. –ఈ ప్రెస్మీట్ కార్యక్రమంలో కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి నాగబత్తిరవి, అద్యకులు మోటూరి జగన్మోన్ రావు, జాబిశెట్టి పాపారావు, (ప్రజాహిత మందిరా . నామ లక్ష్మనారాయణ, వేముల సదానంద్ తరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ అక్రమ అరెస్టు ఖండిస్తూ బిజెపి నాయకులు నిరసన

**అశ్వాపురం ఆగస్టు 24 (విజయం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు అశ్వాపురం మండల శాఖ ఆధ్వర్యంలో అశ్వాపురంలో బిజెపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన దీక్షను



చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ఐ కార్ (ఇండియన్ అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్మెంట్ కమిటీ)మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కాంలో కెసిఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు చర్చ జరుగుతుండటంతో ఆ చర్చకు పక్కదారి పట్టించేందుకు సీఎం కేసీఆర్ ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకునే కుట్ర చేశారు.అందుకే ప్రజాస్వామ్య యుతంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ కుమార్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రను జనగామ జిల్లాలో అడ్డుకున్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు శాంతి భద్రతల పేరుతో ప్రజా సంగ్రామ యాత్రను పూర్తిగా ఆపివేయాలని కేసీఆర్ ప్రభుత్వం కుట్ర పన్నింది. దీనికి అంతటికి కారణం ప్రజా సంగ్రామ యాత్రకు వస్తున్న అశేష ప్రజాదరణ కెసిఆర్ అసమర్థ పాలన ను బండి సంజయ్ ఎక్కడకక్కడ ఎండగట్టడంతో టిఆర్ఎస్ పతనం ఖాయమైందని కల్వకుంట్ల కుటుంబానికి అర్థమైంది.

ఎన్ని నిర్బంధాలు ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన బిజెపి తన పోరాటాన్ని ఆపదనే విషయాన్ని కేసిఆర్ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బిజెపి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి రామారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సురకంటి లింగారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లులింగారెడ్డి ,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమకృష్ణకుమారి, పాటి వెంకటరెడ్డి, బండ్ల నాగేశ్వరరావు, ఎంబడి సాగర్, బండ్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీకి ముగ్గురు ఎంపీటీసీలు రాజీనామా

- అశ్వరావుపేటలో బలహీనమవుతున్న టీఆర్ఎస్ పార్టీ
- టిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కూడా లేని కొందరి నాయకుల పెత్తనమే కారణం
- త్వరలో ఎంపీటీసీ పదవులకు కూడా రాజీనామా

**అశ్వారావుపేట ఆగస్టు 24 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం లో టి.అర్.ఎస్.కి చెందిన ముగ్గురు ఎంపీటీసీలు ఆ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు రాజీనామా చేసిన వారిలో గుమ్మడివల్లి ఎంపీటీసీ సభ్యులు వల్లేపు తిరుపతిరావు, నారాయణపురం ఎంపీటీసీ సభ్యులు కంగాల రమేష్, బచ్చువారి గూడెం ఎంపీటీసీ సభ్యురాలు పాయం కుమారి ఉన్నారు. తమ రాజీ నామా పత్రాలను మండల పార్టీ అధ్యక్షులుకి సమర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేని కొంతమంది నాయకుల పెత్తనం తమ రాజీనామాకు దారి తీసిందని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, నిర్వహించక



పోవడం, పట్టించు కోకపోవటంతో మనస్తాపం చెందామని, మొదటి నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు న్యాయం చేయలేకపోవ డంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఎంపీటీసీ పదవులు కూడా త్వరలోనే రాజీనామా చేయనున్నామని తెలిపారు.

# ఆడపడుచుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్

**ఏన్కూరు, ఆగస్ట్ 24(విజయం న్యూస్):** నలుగురు ఆడపడుచుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 47 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహ సమయంలో ఎటువంటి ఆర్థిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వారికి మేనమామగా మారి ఆర్థిక సహాయం అందించేందుకు బృహత్తరమైన పథకాలను రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందన్నారు. అనంతరం ఏన్కూరు, జూలూరుపాడు మండలాలకు చెందిన 23 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాదావత్ బుజ్జి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలూ, మండల రైతు బంధు కోఆర్డినేటర్ మేడా



ధర్మారావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు, తిమ్మారావుపేట ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, సర్పంచులు భూక్య శివ, ఆరెం సుహాసిని, నాయకులు భూక్య చందులాల్, జెర్రిపోతుల సుందర్ రావు, ఇసనపల్లి నాగేశ్వరరావు, అధికారులు ఎంపీడీవో బయ్యారపు అశోక్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ ఆద్వర్యంలో వీల్ చైర్ వితరణ ఆర్ధిక సహాయం

**వైరా ఆగస్టు 24 (విజయం న్యూస్):** గ్రేట్ విజన్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ అద్వర్యంలో లయన్ కొమ్మినేని భారతి శివ ప్రసాద్ దంపతుల కూతురు లక్షితా పుట్టిన రోజు సందర్భం గా గండగలపాడుకు చెందిన రిక్షా కార్మికుడు పూర్ణకంటి నాగమల్లు 5000/- ఆర్థిక సహాయం అందించారు మరియు 6వ వార్డ్ కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం ఆర్థిక సహాయంతో పెద్ద కోరుకొండకి చెందిన దివ్యాంగుడు దుగ్గిరాల అంజిబాబుకు వీల్ చైర్ అందించారు.ఈ కార్యక్రమంలో PDG లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వున్నవారు నిరు పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలి అని తెలిపారు ఈకార్యక్రమంలో కోర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు లగడపాటి ప్రభాకరరావు సెక్రెటరి తోటకూర శ్రీకాంత్ ట్రెజరర్ గంగవరపు కిషన్ సూతకాని శ్రీకాంత్ ఉయ్యూరు రామకృష్ణ చెరుకూరి శ్రీనివాసరావు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సమాజం నుండి బహిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. సహృద్భావ వాతవరణంలో ప్రపంచ దేశాలతో పోటీ పడి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించాలని యూపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేశారని తెలిపారు. కానీ సీఎం కేసీఆర్ హాయంలో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతియుత కొరవడిందని, ప్రశాంత వాతావరణం కోల్పోయి మత అలజడులు పెరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో పట్టపగలు హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దౌర్భాగ్య పాలనలో తెలంగాణ ప్రజలు ఉన్నందుకు బాదపడాల్సి వస్తుందన్నారు. మరో వైపు బీజేపీ నాయకత్వం తెలంగాణ రాష్ట్రంపై మిడతల దండు పడినట్లుగా మీదపడిపోతున్నారని, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి తగాదాలను స్రుష్టించి పబ్బంగడుపుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గొడవ లేపి, యుద్ధవాతావరణాన్ని తీసుకొచ్చి ఆ తరువాత శాంతిజపం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి నాయకుల తీరు దేశ సమైఖ్యత, సమగ్రత లౌకిక వాదానికి పెను ప్రమాదంగా మారిందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న మత విభజన రాజకీయాలతో దేశం కల్లోలం అవుతుందని కాంగ్రెస్ నేతలు ఎప్పటి నుంచో చెప్తున్నారని గుర్తు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడిన మాటలు సభ్య సమాజం తల దించుకునే విధంగా, తెలంగాణ ప్రశాంత వాతావరణాన్ని కల్లోలం చేసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. రాజాసింగ్ వ్యాక్యాలు శాసన సభ్యులు మాట్లాడాల్సిన మాటల్లాగా లేవని, జుగుప్సకరంగా సమాజంలో మత కల్లోలాలు రెచ్చగొట్టే విధంగా, అల్లర్లకు దారి తీసే విధంగా ఉన్నాయని అన్నారు. సమాజ హితం దృష్ట్యా రాజాసింగ్‌ను ప్రభుత్వం కట్టడి చేయాలని సూచించారు. ఇలాంటి నాయకులకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరి మతాన్ని వారు గౌరవించుకుంటూ ఇతరుల మతాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని, కానీ ఇందుకు భిన్నంగా రాజాసింగ్ వ్యాక్యాలు ఉన్నయని అన్నారు.

భారత రాజ్యాంగం , చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజ హితానికి నష్టం వాటిల్లే విధంగా మత కల్లోలాలకు దారి తీసేవిధంగా రెచ్చగొట్టే వ్యాక్యాలు చేస్తునన ఎమ్మెల్యే రాజాసింగ్ ను సమాజం నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే జరిగే నష్టానికి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గతంలో దళితుల అలవాట్లు, వారు తినే ఆహార పదార్థాలపై అనుచిత వ్యాక్యాలు చేసి వారి మనోభావాలు కూడా దెబ్బతినడానికి కారణం అయ్యాడని అన్నారు. భారత రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పరిపాలన చేస్తున్న బిజెపి పాలకులు రాజ్యాంగ విలువలను కాపాడేవిధంగా చిత్తశుద్ధితో రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో నాటకమాడినట్టుగా వ్యవహరిస్తే ప్రజలు బిజెపిని క్షమించరని, వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా కర్రుకాచి వాత పెడతారని ఆరోపించారు. సమాజానికి మార్గదర్శిగా ఉండే వ్యక్తులను మాత్రమే ప్రజలు నాయకులుగా ఎంచుకోవాలి. ప్రజల జీవితాలతో చెలగాటామాడే వారిని దూరం పెట్టి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, రాజాసింగ్ కాదు..ఎవరు మాట్లాడిన సభ్య సమాజం కట్టడి చేసే విధంగా ప్రభుత్వం చర్యలుండాలని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం కొంత మంది తమ పరిధిని దాటి రెచ్చగొట్టే వ్యాక్యాలు చేస్తున్నారు. ప్రజలకు మార్గదర్శకులుగా, దిక్సూచిగా ఉండాల్సిన నాయకులు మాట్లాడే బాషా ఆదర్శంగా ఉండాలని, కానీ కొంత మంది దీనికి భిన్నంగా బాషాను వాడుతున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నాన్నారు.






# ఇప్పటికైనా గాడిన పడేనా..?

- **మండలంలో గాడి తప్పిన శాంతి భద్రతలు..!**
- **పెరిగిపోయిన దొంగతనాలు..!**
- **రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..!**
- **ప్రస్తుత ఎస్ఐ దారం.సురేష్ , అదనపు ఎస్ఐలు జీవన్ రాజు బదిలీ..**
- **బూర్గంపహాడ్ నూతన ఎస్ఐగా పి. సంతోష్, అదనపు ఎస్ఐగా రమణారెడ్డి.**

**బూర్గంపహాడ్, ఆగస్టు 24 (విజయం న్యూస్):**
ప్రస్తుతం మండలంలో పెరిగిపోతున్న దొంగతనాలు, ఇసుక మాఫియాను అరికట్టడానికి, గాడి తప్పిన శాంతిభద్రతలను,ఇక్కడ పోలీస్ సిబ్బంది ఇష్టాను రాజ్యాంగ వ్యవహరిస్తున్న తీరును పోలీసు ఉన్నతాధికారులు దృష్టి లో ఉంచుకొని పరిస్థితులను మెరుగుపరచడానికి ఇది వరకే ఇక్కడ ఎస్ఐ గా పని చేసిన అనుభవం కలిగిన పి.సంతోష్ ను బూర్గంపహాడ్ నూతన ఎస్సైగా బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

భద్రాద్రి కొత్తగూడెం మండలం ప్రస్తుతం ఉన్న ఎస్సై సురేష్ ను ఇక్కడ నుంచి కొత్తగూడెం విఆర్ కు,అదనపు ఎస్ఐ జీవన్ రాజు ను కరకగూడెం ఎస్సైగా బదిలీ చేసారు. ఆళ్లపల్లి ఎస్సైగా పనిచేస్తున్న సంతోష్ ను బూర్గంపాడు ఎస్సైగా,అదనపు ఎస్ఐగా జి. రమణారెడ్డి ని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పై గత కొంతకాలంగా వెలబడుతున్న విమర్శలపై, మండలంలో లోపించిన శాంతిభద్రతల దృష్ట్యా పోలీస్ ఉన్నతాధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.గతంలో సంతోష్ బూర్గంపాడు ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉన్నందున బూర్గంపహాడ్ కు బదులు చేసినట్లు తెలుస్తోంది.ఈ మేరకు పి. సంతోష్. గురువారం బూర్గంపహాడ్ ఎస్ఐగా బాధ్యతలు స్వికరించనున్నట్లు సమాచారం..

**పెరిగిపోయిన దొంగతనాలు..?**

గత కొన్ని నెలలుగా మండలంలో దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయి.ఏ గ్రామంలో చూసిన వరస దొంగతనాలతో దొంగలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇంటికి తాళం వేశారా ఇక మీ ఇల్లు గుల్లవటం ఖాయం. లక్ష్మం పురం లో ఒకే రోజు నాలుగు చోట్ల దొంగతనాలతో దొంగలు పోలీసులకు పెద్ద సవాల్ విసిరారు.అది మొదలు మండలంలో వరుస దొంగతనాలతో దొంగలు రెచ్చిపోతూనే ఉన్నారు.దొంగలు దొంగతనం చేస్తున్నప్పుడు అక్కడ ఉన్న సీసీ కెమెరాలో ఆ దృశ్యాలు,వాళ్ల ముఖ చిత్రాలు సృష్టంగా కనపడిన్నప్పటికీ వారిని పట్టుకోవడంలో ఎస్ఐ ఎందుకు విఫలం అయ్యారన్న సందేహాన్ని పలువురు వక్తం చేస్తున్నారు.

**రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..! మాఫియాకు అడ్డు కట్ట వేయగలరా..?**


నూతన ఎస్ఐ పి. సంతోష్

మండలంలో సారపాక, బూర్గంపహాడ్, సోంపల్లి, బుడ్డగూడెం, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, మొరంపల్లి బంజారా ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా మారిపోయాయి.గోదావరి గోసించేలా ,కిన్నెరసాని వాగు కనుమరుగేయాలా నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు,లారీల ద్వారా “అడ్డు అదుపు’ “రాత్రి పగలు” తేడా లేకుండా అక్రమ సంపాదననే ధ్యేయంగా అక్రమార్కులు రెచ్చపోతున్నారు. కిన్నెరసాని అడ్డాగా ప్రస్తుతం సోంపల్లి, బుడ్డ గూడెం లో దాదాపు 12 నుంచి 15 మంది ట్రాక్టర్స్ ఓనర్స్ ,3 నుంచి 5 గురు బడా లారీ ఓనర్లు మీలాఖత్ అయి రాత్రి కిన్నెరసాని వాగు నుంచి ట్రాక్టర్ల, ఎడ్ల బండ్ల ద్వారా స్టాక్ పాయింట్లు పోసి జెసిబిల ద్వారా లారీలకు ఎత్తు తు రాత్రికి రాత్రి పాల్వంచ, కొత్తగూడెం, ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.ఈ ఇసుక మాఫియాను అడ్డుకోవడంలో కూడా ఎస్సై పూర్తిగా వైఫల్యం చెందినట్లు ప్రజల నుంచి ఆరోపణలు వెల్లి వేత్తయి.

ఈ అంశాలు మొత్తం నూతనంగా వస్తున్నా ఎస్ఐ పి.సంతోష్ సవాలుగా మారనున్నాయా..? దొంగలను పట్టుకొని దొంగతనాలను అరికట్టగలరా..? ఇసుక మాఫియా ను అడ్డుకోగలరా..? లేక అందరి లనే చూస్తూ ఇసుక మాఫియా ను వదిలేస్తారా..?మండలంలో లోపించిన శాంతి భద్రతలను గాడిన పెట్టగలరా..? ఇలా సామాన్య ప్రజలు ఎన్నో సందేహాలను వక్తం చేస్తున్నారు. గతంలో ఎస్ఐగా పనిచేసి శభాష్ అనిపించుకున్న ఎస్ఐ సంతోష్ ఏ మేరకు వీటిని కట్టడి చేయగలరో వేచి చూడాలి.